R.No.M 3152. Estd. 1930.

జమీన్ రైతు

THE ZAMIN RYOT
THE ANDHRA NATIONAL KISAN WEEKLY, NELLORE. (S. I.)
సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు.

"The Congress Stands for Democratic Kisan Muzdoor Praja Raj"
-Mahatma Gandhi

"రైతుకూలీ ప్రజారాజ్యమే కాంగ్రెసు ఆశయం"
—మహాత్మా గాంధీ.

సంపుటం 17 | సంచిక 2 | శుక్రవారం - 11-1-46 - నెల్లూరు. | వెల 0-1-0.

మహమ్మదీయులు జ్ఞాననేత్రం తెరిచారు!

రాష్ట్రీయ శాసనసభల ఎన్నికలు ప్రారంభమైనాయి. ఈ సమయమందు ఆయా రాష్ట్రీయ శాసన సభలలో వుండదగు వివిధ ప్రతినిధుల జాబితా వివరములను (1935 భారతచట్టం ప్రకారం) ప్రచురిస్తున్నాం. కాబట్టి ఈపట్టికను భద్రంగావుంచుకొండి. ఎన్నికలప్పుడు పూర్తియైనపిమ్మట పార్టీల బలాబలాలు గూడ ప్రచురిస్తాం.

అస్సాం పరిస్థితి

ప్రస్తుతానికి యీ నెలలో రెండు రాష్ట్రీ శాసనసభల ఎన్నికలు జరుగుతాయి. రెండూగూడా పాకిస్తాన్ రాష్ట్రాలని ముస్లింలీగు అంటూంది. కాని పాకిస్తాన్‌లో అస్సాము యేన్యాయసూత్రం ప్రకారం చేరునో యిన్నాళ్ళుగూడ తెలియదనియే మా నమ్మకం. ఏమంటే అస్సాంలో ముస్లిములు నూటికి 40 మందియే. 51 కి మించియే హిందువులు. మహమ్మదీయేతరులు వున్నారా రాష్ట్రంలో. కాబట్టి యీ పరిస్థితిలోను అస్సాం- ఎవ్వరినా. గీర్వరినాగూడ 'పాకిస్తాన్'లో జేరుటకే వీలులేదు.

రెండురాష్ట్రీములలో పాకిస్తాన్ ప్రమోదకులకు పరాభవం జరిగేసూచనలే యెల్లెడ గోచరమౌతున్నాయి.

అస్సాం లో జవహరవంచితుడు సాగించిన 'మైయుదారి' ఫలితం 8 తేది చూస్తారు.

సింధులో జ్ఞాననేత్రం

ఇక సింధులోను తగులుకున్నాడు జవహరలాల్; ఈయన మతసంస్థ ముస్లింలీగ్‌అంతు కనుక్కొనే దాక వదిలేట్టులేదు. నెహ్రూప్రచారం మహమ్మదీయుల జ్ఞానసేత్రమును తెరిపిస్తున్నది.

పాకిస్తాన్‌బందారం ఏమిటో ప్రజలకు పందువాలిచినట్లు వాలిచి ప్రదర్శిస్తున్న జవహరలాల్ మీద లీగ్‌వర్గాలకు ఆక్రమను మెండయింది.

తుంటరితనం

సింధు రాష్ట్రంలో నెహ్రూ పరిణమను మహమ్మదీయులంచే బహిష్కరింప జేయుటకు 'జిన్నా లీగ్ ఆమయాయిది' యెంత ప్రయత్నించినా పరిందుల లేదు; వందల వేలుగా సింధు ముస్లిములు నెహ్రూ ఉద్బోధ నాలకించి జాతీయ విప్లవ దాహోద్దీపితులౌతున్నారు. ఇక ఇదిగాదు మార్గమంటూ పరిణమే చిన్నాభిన్నంచేసే "కమ్యూనిస్టు కొడి" వద్దకి దిగాడు. కాని నెహ్రూ పరిణ భగ్నంకావడం అసంభవం.

ఆజాద్‌హింద్

"ఆజాద్ హింద్‌ఫౌజ్‌ను జూచి మనం నేర్చుకోవలసిన పాఠాలనేకమున్నాయి. అందు ముఖ్యమైనవి రెండు—ఒకటి వారి జాతీయ ఐక్యత. రెండు—వారి క్రమశిక్షణ, కట్టుదిట్టం" అంటూ యెక్కడికకు వెళ్లినా ప్రజాసీకానికి అదేపనిగా "ఆజాద్ హింద్" తత్వమును నెహ్రూజీ బోధిస్తున్నాడు

"ఆజాద్ హింద్ ఫౌజ్‌లో అన్నిమతాలవారు వున్నారు. కాని షానవాజ్‌ఖాన్ చెప్పినట్లు వారిలో మతతత్వమేలేదు. భారతదేశ స్వాతంత్ర్యమును, ఖిల, మత వివక్షతంలో వదిలేక, సాధించటమే వారి ఆశయం."

నగ్నసత్యం

ఆజాద్ హింద్ ఫౌజువల్ల ప్రపంచానికి మరొక సత్యం వెల్లడియైనది.

బ్రిటిష్ హుకుమత్ అమలులోవున్న భారతదేశం లోనే మత విభేదాలు వుండగల్గుతున్నాయి. గాని, బ్రిటిష్ హుకుమత్‌ను త్రోసిరాజని ఆజాద్ హింద్ హుకూమత్ వున్నచోట మతతత్వమేలేదు. అంటే 'పరాయి పెత్తనంపోతే మతవిభేదాలు నూర్యునిముందు మంచుగడ్డవలె స్వాతంత్ర్య భానోదయంతో ఎగిరిపోవు' అని సర్దార్ పటేల్ నిర్ధారణచేసారు.

'ప్రత్యేక నియోజకవర్గాలు తెచ్చిపెట్టినచేటు'ను మహాత్మాగాంధీకూడ గుర్తించి, విరసిస్తున్నారు.

సింధు, అస్సాంరాష్ట్రీయ శాసనసభలలో 'జిన్నా లీగ్' వర్గముకు సరాజయం ప్రాప్తించుననియే ప్రాజ్ఞులనుకొంటున్నారు. సింధులో సయ్యద్ నాయకత్వాన పన్నగాండ్లుగూడ యెదురుతిరిగారుగదా!

ఇట్లే అంతటా మహమ్మదీయసోదరుల జ్ఞానసేత్రం తెరచి, జాతీయ విప్లవ తేజోమూర్తులై, స్వాతంత్ర్య భానోదయముకు, సుస్థిర ఆజాద్ హింద్ సంస్థాపనకు సమరికోత్సాహముతో ముందంజ వేయుదురుగాక!

—

శరత్ బోస్

నేతాజీబోస్, ఆజాద్ హింద్ ఫౌజ్‌ం పట్టుగల గౌరవనీయనాయకులకు సూచనగా కేంద్ర శాసనసభలోని కాంగ్రెస్ సభ్యులు 80 లో హెచ్చుమంది శరత్ బోస్‌ను పార్టీనాయకుడుగా యెన్నుకొనవలెనని కోరుచున్నారు.

వివిధ రాష్ట్రీయ శాసనసభల ప్రతినిధుల వివరములు.

రాష్ట్రం		మొత్తంసీట్లు జనరల్‌సీట్లు	షెడ్యూల్డ్ తరగతులు(జనరల్)	కొండజాతులు వగైరా.	సిక్కులు.	ముహమ్మదీయులు.	ఆంగ్లో ఇండియన్లు.	యూరపియన్లు.	భూస్వాములు.	వాణిజ్య సంస్థలు.	మున్సిపాలిటీలు.	యూనివర్సిటీలు.	కార్మికులు.	స్త్రీలు (జనరల్)	స్త్రీలు (సిక్కు)	స్త్రీలు (ముస్లిం)	స్త్రీలు (ఆంగ్లో.ఇండియన్)	స్త్రీలు (క్రైస్తవు)
మద్రాస్	....	215 146	30	1	....	28	2	3	8	6	6	1	6	6	....	1	....	1
బొంబాయి	....	175 114	15	1	....	29	2	3	3	7	2	1	7	5	....	1		
బెంగాల్	....	250 78	30	....	....	117	3	11	2	19	5	2	8	2	....	2	1	
యు. పి.	....	228 140	20	....	....	64	1	2	2	3	6	1	3	4	....	2		
పంజాబ్	....	175 42	8	....	31	84	1	1	2	1	5	1	3	1	1	2		
బీహార్	....	152 86	15	7	....	39	1	2	1	4	4	1	3	3	....	1		
మధ్యపరగణాలు		112 84	20	1	....	14	1	1	....	2	3	1	2	3				
అస్సాం	....	108 47	7	9	....	34	....	1	1	11	....	....	4	1				
నరిహద్దు	....	50 9	....	....	3	36	....	....	....	....	2	....	....	....				
ఒరిస్సా	....	60 44	6	5	....	4	....	....	1	1	2	....	1	2				
సింధు	....	60 18	....	....	....	33	....	2	....	2	2	....	1	1	....	1		

జగత్కథ:

టర్కీపై కన్ను : స్టాలిన్ దురాశ

"హిట్లర్‌ను అణచుటకు బూనుకున్న హింసా మార్గావలంబికులైన మీరు, హిట్లర్ తలదన్నే అపర హిట్లర్‌లుగ తయారౌతారునుమా" అని మహాత్మాగాంధి ఆరేండ్లనాడు మిత్రులనెత్తిన, అక్షంతలు యేమనివేశాదోగాని, పరిస్థితులన్నీ అట్లే నిరూపిస్తున్నాయి.

ప్రపంచపరిస్థితుల సమీక్షజేస్తూ సుప్రసిద్ధ అమెరికన్ రచయిత లియోపిసర్ యీ యదార్థమునే లోకానికి వెల్లడిచేస్తున్నాడు.

ఆంగ్లో-అమెరికన్ మిత్రబృందం ఆటంబాంబును రవిపెడ్తే, రష్యా కాష్ఠజ్వాలైదుగురుజేరి, దాని తలదన్నే 'బ్రహ్మాస్త్రం' సృష్టించి స్టాలిన్‌చేతికిచ్చారట

మాస్కో మూతివిగింపుతో ఆటంబాంబు రహస్యమూ చెవినివరుతోన్నది. ఇక దానికితోడు యీ బ్రహ్మాస్త్రం; దీనిరహస్యంమాత్రం స్టాలిన్‌కే. అది అనితరసాధ్యం!

ప్రపంచమందంతటా శాంతివాతావరణం ఏర్పడకముందే, యుద్ధమేఘాలు క్రమ్ముకొనివున్నాయి; ఈసారి యుద్ధంవస్తే, గిస్తే విమానాలు, బాంబులు, తుపాకులుగాక, అటుబాంబులు, బ్రహ్మాస్త్రాల యుద్ధమన్నమాట. దేశదేశాలు ఊడ్చుకపోతాయి (మో. వి॥ త. 3 పేజి యుద్ధసామ్రాజ్యవాదం)

టర్కీపై రష్యా కన్నువేయనేవేసింది; ఓడ్చి కయ్యానికే కవ్విస్తుందో, వియ్యానికే లాలిస్తుందో మరి!

టర్కీ రాజ్యాంగరాష్ట్రాలు కార్స్, అర్డహాన్ ప్రాంతాలని బయటపడిన రష్యా గోలకు టర్కీప్రధాని సారజోగ్లు ఇలా జవాబుచెప్పాడు:

"రష్యా-టర్కీ యుద్ధానంతరం 1878 లో రష్యా చక్రవర్తి జార్ బలవంతంగా కబళించుకొన్న యీ టర్కీరాష్ట్రాలు 1918 ప్రపంచయుద్ధానంతరం, రష్యా టర్కీల అంగీకారముపై జరిగిన 'ప్రజానిర్ణయ ఎన్నిక' వలితంగా రష్యానుండి తప్పించుకొని, స్వదేశంలో జేరాయి. ఈఎన్నికలో నూటికి 98 మంది రష్యా విడికిలినుండి బైటపడి స్వదేశంలో కలియుటకే తీర్మానించారు. హిట్లర్‌ను తుదముట్టించిన పెద్దన్న, సామ్రాజ్యవిస్తరణకు హిట్లర్‌తిట్టులనే ప్రయోగించుట దుస్సహం"

కార్డనెల్సు ఆధిపత్యం మాదేమిటి అనిగూడి అయుగుతున్నది రష్యా!

1940 లో ప్రాన్సు పరాజయానంతరం టర్కీ జర్మనీతో తటస్థ్యమునే వహించిందిగానీ, జర్మనీ తెరిమిజేసినట్లయితే ఏమయ్యేది రష్యాగతి! పామును పాదంతోనిపెంచినచందమయింది నేటిస్టాలిన్‌ధోరణి!

ధర్మమూర్తులారా! మీరైన ధర్మంచెప్పండయ్యా! మేమునిర్మించుకున్న ప్రజాతంత్ర స్వరాజ్య ప్రభుత్వం చర్చ్, బ్రిటిష్ ఆయుధాలకు గురియౌకున్నది. బుద్ధిగరపండయ్యా అని జాతీయ ప్రభుత్వాధ్యక్షులు సోవియట్ ఆర్తనాదం పెద్దలచెవిలో యింకా దూరలేదు. జాతీయ చర్చ్ విధానమువల్ల నిరసనగా పర్యవసానాలు రాజీనామా యిచ్చారు; వాళ్ళ మూక చెప్పే 'స్వపరిపాలనం' మూటవిప్పితే తెలుస్తుంది అనిజనం.

భారీ బహుమతులు
వేలకు వేలు
యాలం — యాలం
ఏలం
బలే సరదా
ఎప్పుడు? ఎక్కడుండో?

ఉబ్బసముతో బాధపడువారికి నాసలహా ఇదే



శాశ్వతికంగా ఉపశమనము కలిగించే మందులను వాడడం చాలా శ్రేయస్కరం"

అన్నదికప్పుడు వెంటనే గుణమిచ్చుటయేగాక, ఉబ్బసవ్యాధియొక్క మూలకారణములను యాపుమాపి శాశ్వతంగా నయము చేయునది పురోహిత్‌వారి శ్వాసహారి మాత్రమే. శ్వాసహారిని వాడుట ప్రారంభించినవెంటనే, దగ్గపోయి, శ్వాసధారాళముగుటయేగాక, జీర్ణకోశము, ఊపిరితిత్తులు క్రమేణ బలపడి, ఉబ్బసము పూర్తిగా తగ్గిపోవును.

ఉబ్బసము, ఊపిరి సలుపకుండుట, నడుము నొప్పి, గొంతుకలో సలకలిగించు దగ్గు, మొదలగు గుండెజబ్బులకు శ్వాసహారి (పీలిరంగు ప్యాకెట్లు) ను వాడుడు. మలబద్ధకము, పులితేపులు, వీటిచే బాధపడు ఉబ్బసవ్యాధిగ్రస్తులగువారు శ్వాసహారి కాంపౌండు (ఎరుపురంగు ప్యాకెట్లు)ను వాడుడు.

అందరుకెమిస్టులవద్దను, 3, 6, 12 డోసులు పైజులలో, రు 3-8-0. 5-12-0. 10-0-0 లు ధరలుగలిగినవి లభించును.

మద్రాసు స్టాకిస్టులు:—

మెసర్సు: అప్పా & కో, చైనాబజారురోడ్డు.

,, శ్రీ క్రిష్టన్ బ్రదర్సు, తంబుచెట్టివీధి

,, అమృత రత్నాకర పార్మసీ. గోవిందప్పనాయక్‌వీధి.

తయారుచేయువారు:

డాక్టర్ పురోహిత్ ఫార్మసీ, కొల్హాపూర్.



PUROHIT SHWAS-HARI

కళాక్షేత్రం:

శిల్పం, ప్రచారం అనే తేడాలేదు

విశ్వజనీనభావంవైపు పోయేవాడే అభ్యుదయ రచయిత

—ఆచార్య ఆత్రేయ

'తాను ఏసాంఘిక దురన్యాయాలను నిర్మూలించాలని ఆవేదనపడుతున్నాడో, వాటినిర్మూలనకే ఒక రాజకీయపక్షంకూడా ప్రచారంసాగిస్తే, కవి తన శిల్పాన్ని తప్పకుండా ఆపక్షానికి అంకితం చేసితీరుతాడు. అదిలోనుంచీ పుట్టుకవచ్చే ప్రేరేపణకాని విధింపబడిన నిర్బంధంకాదు. అధికారంలో వున్నవారిని రంజింపచెయ్యడానికి స్తోత్రపాఠాలువల్లిస్తూ, సమయానుకూలంగా అభిప్రాయాలను సవరించుకొనే రచయితలనుగూర్చి యీమాటఅనలేను" అని రాజమండ్రిలో జరిగిన ఆంధ్రి అభ్యుదయరచయితల మహాసభను ప్రారంభిస్తూ శ్రీశ్రీగారుపన్యసించారు. 'కాలస్వరూపమనేది జీవితానికేవిరుద్ధం. కనుక ఏభావమైనా ఏదో ఒకపక్షానికి చెందివుంటుంది, తప్పదు. దీన్ని ప్రచారమంటే వుపయోగంలేదు. ఏదోఒకభావాన్ని ప్రచారం చేయకుండా శూన్యంగా వెలువడ్డకావ్యాన్ని నేను చూడలేదు. సాహిత్యంలో ప్రచారం, ఉద్దశిల్పం అనే వ్యత్యాసమేలేదు' అన్నారు శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు అధ్యక్ష పీఠాన్నుంచి. 'అతిలిదపవ్వులను, అనేకబాధలకు గురియైనకోటానుకోట్ల పీడితప్రజలు, శ్రామికజీవులు నాకళ్ళయెదుట కనిపిస్తుండగా నేను వారికి ప్రతికూలంగా ఏలావ్రాయగలను? వారికష్టం నాకష్టంగా, వారిసమస్యే నాసమస్యగా తీసుకొనిబ్రాను. నేను ప్రపంచో రీతనై పోగలిగినపుడు వారి భాషలోనే వారిసమస్యలనే చిత్రిస్తాను.'

అని భాషావిషయిక సమస్యనుకూడా పరిష్కరించారు. అభ్యుదయ రచయితల కావ్యాలకు శాశ్వతత్వం వుండదనే ఆక్షేపణకు జవాబిస్తూ 'సార్వకాలికమైన సమస్యలుంటాయనేది పొరపాటు. ప్రతి సమస్య తాత్కాలికమే. నేటి సమస్యలను సహేతుకంగా చర్చించి, సక్రమంగా పరిష్కరించుకో గలిగితే అదే నేటి రచయితకు ధన్యత్వం' అన్నారు శ్రీశ్రీ. పాతను మెచ్చుకునేవారు క్రొత్తను తిట్టిపోస్తారు. కానీ అభ్యుదయ రచయితలు ఆనాటి రచనలను మెచ్చుకొంటున్నారంటే ప్రాచీనాన్ని విస్మరిస్తున్నారనికాదు. పాత పునాదులమీదనే క్రొత్త నిర్మాణమని అభ్యుదయ రచయితలవిశ్వాసం. సాహిత్యాన్ని ఒక భోగవస్తువుగా గణించే వారిమీద తిరుగబడుతున్నారు అభ్యుదయ రచయితలు. ప్రజలకు సాహిత్యాన్ని అందనివ్వకుండా చేస్తున్నవారితో పోరాడుతున్నారు. ఆనాడు ప్రజలలో సాహిత్య చైతన్యం ఇదివరకన్న ఎక్కువయిందంటే అభ్యుదయ రచయితలకృషి కారణం. ఇప్పటికీ కొందరు శాశ్వతత్వమంటూ సాహిత్యం ఏ కొద్దిమందికో తయారుచేయబడే అందమైన వస్తువను కొంటూంటె ముందంజవేసి నానాటికి పెరిగిపోతూన్న ప్రజాళికంపంక గ్రుడ్డిగా వున్నారనకతప్పదు. మహాసభ విజయాన్ని ఆశిస్తూ శ్రీ పంచాంగుల ఆదినారాయణశాస్త్రి, మల్లంపల్లి సోమశేఖరశర్మ, పి. వి. రాజమన్నారు, కాసా సుబ్బారావు, విస్సా అప్పారావు, కొడవగంటి కుటుంబరావు, నోరి నరసింహశాస్త్రి, వి. ఆర్. చిత్రగార్లు సందేశాలుపంపారు. శ్రీ వీరేశలింగం హైస్కూలు నుండి సుప్రసిద్ధ కవులతో పండితులతో ఊరేగింపు జరిగినది. సభాధ్యక్షులు శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు శ్రీ వీరేశలింగంపంతులుగారి శిలావిగ్రహానికి పూలమాలవేసి పంతులుగారు ఆంధ్రదేశానికి చేసిన సేవను కొనియాడారు. వైశ్య సేవాసదన బాలికలు పంతులుగారినభినందిస్తూ గీతంపాడారు. కళాప్రదర్శనము దామెర్ల వెంకటరావుగారు ప్రారంభించారు. ఉపన్యాసాల తరువాత సందేశ పఠనంతో సభ ముగిసింది.

నెల్లూరు ప్రజలకు హెచ్చరిక

ఆర్యులారా!

బలవర్ధకమును సమస్త వ్యాధిహరమును అగు మా ఆనంద సుధయు, మా ప్రసిద్ధ సమస్తాయుర్వేదౌషధములను C. R. గోపాల్ బ్రదర్సు- ట్రంకురోడ్డు నెల్లూరు. వారివద్ద విరివిగా అందరికిని అందుబాటులో నుండునట్లు ఏర్పాటుచేసితిమని సంతోషముగా హెచ్చరించడమైనది.

ఇట్లు, వినేయులు,

డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రి అండ్ సన్సు,

1—1—46 .... రాజమండ్రి

తెలుగు లిటిల్ థియేటర్ ఉద్యమం

భారతదేశంలో ఒకప్రచండవిప్లవం తలయెత్తింది భారతచరిత్రలో యిది పునరభ్యుదయశకం. విద్రాణవుగావున్న భారతజాతి మేల్కొంటుంది. ఈ విప్లవ కిరణకాంతిలో అన్నిరాష్ట్రాలు తమ లలితకళలను తీర్చి దిద్దుకొంటూన్నవి. కానీ ఆంధ్రనాటకరంగం మాత్రం అధోగతిలోవుంది. అంతేకాదు వికృత స్వరూపంతో కరుడుగట్టుకపోయింది.

శ్రీ కొప్పరపు సుబ్బారావుగారు యీదుస్థితినిచూచి ఆవేదనపడ్డారు. అభ్యుదయమార్గాల నన్వేషించారు. అన్యరాష్ట్రాలలో నవ్యనాటక రంగోద్యమాలను లేవనెత్తి నడుపుతూన్న పబ్లిక్‌పిక్చర్. శిశిరకుమార భాదురీ ప్రభృతులతో సంప్రదించి యీ 'లిటిల్ థియేటర్' ఉద్యమాన్ని మన పరిస్థితుల కనుకూలంగా తీర్చారు. ఈ ఉద్యమలక్ష్యాలు రెండు—ఆదర్శ ప్రాయమైన ఒక పోర్టబుల్ థియేటర్ నిర్మాణంతోకటి కళాయుధికరణ్ణా కట్టుబాట్లతో ఆదర్శనాటకాలను ఆంధ్రదేశమంతటా ప్రదర్శించటం రెండు. అమెచూర్ నాటకసమాజాలతో అన్ని విధాలా సహకరిస్తుందీ వుద్యమం. ఈలాంటి సంఘాలకార్యక్రమంవల్ల ప్రజలలో కళాదృక్పథం మారి, చైతన్యం పొందే అవకాశం వుంటుందని ఆశిస్తున్నాము. ఆమెచ్యూర్లందరూ యీవుద్యమానికి అన్నివిధాలా చేయూతనివ్వాల్సిందని ప్రార్థన.

దేశంలో కావాల్సినంత పుత్సాహంవుంది. యీ వుద్యమం జయప్రదం కాగలదనే ఆశిస్తున్నాము.

కుష్ఠు ★ బొల్లి

అన్నిరకముల కుష్ఠుకు, అన్ని దశలలోను, సెగ, సవాయి మొదలగు సకల మేహములకు, సకల చర్మవ్యాధులకు వాడబడుచున్నవి మా ఔషధరాజములే.

గ్యారంటీ చికిత్స!

మాఆశ్రమమునకు వచ్చువారికి సకల సదుపాయములు చేయబడును. గుణము నిదానించువరకు చికిత్స

ఉచితము!

10 దినములలో క్యాలులు, యోగ్యతాపత్రములు ఉచితము. కార్డువ్రాయుడు నేడే— కాదు, ఇప్పుడే. వకయుదరుడు, సకిలు కంపెనీలు చూచి మోసపోకుడు. అనాదినుండి అద్వితీయముగ ఆము బులో నున్న అసలు కంపెనీ మాది మాత్రమే! హెచ్చరిక!!

బ్రాంచి:

సికింద్రాబాద్— 3500 కింగ్సువే

బెజవాడ - గాంధీనగరము

పై విలాసము వ్రాయుడు

రెడ్డి & కో (రిజిష్టర్డు) H. O. గోపాలపురం బెజకు - తూ. గోదావరి.

ఆఫీసులు

వాల్తేరు — R. S. రోడ్డు

కటకం — బక్సీబజారు

హెడ్ ఆఫీసుకే వ్రాయుడు.

జై హింద్

"పరాధీనదేశమేదైనసరే, స్వతంత్రస్వామ్యము నేర్పరచుకొని, పరాయిపరిపాలనను కూలద్రోసేహక్కు సంతర్జాతీయ న్యాయస్మృతి అంగీకరించునదే"

—వల్లభాయిపటేల్.

• • •

"భారతదేశాన్ని 13 ముక్కలుగా విరిచివేయాలనవి ప్రచారంచేస్తున్న కమ్యూనిస్టుల మార్క్సిస్టులు గారు పోషలిస్టులుగారు" —జవహర్‌లాల్ నెహ్రూ.

• • •

"సమైక్య భారతదేశమొకటే స్వతంత్రరాజ్యముగా యేర్పాటు అందుకొరకై ప్రాణాలనార్పించుటకు మేము సర్వదా సంసిద్ధులము. మాతృదేశ స్వాతంత్ర్యముకొరకై, ఒంటిలో ఒక్క బొట్టున్న మిగులకుండా రక్తందారవోస్తామని మానేతాజీయెదుట చేసినశపథమునకు సర్వదా మేము బద్ధులము"

—ఆజాద్ హింద్ ఫౌజ్ ఆఫీసర్లు షానవాజ్, ధిల్లాన్, సెహగల్‌గారలు

నెల్లూరు ముచ్చట్లు

(7 వ పేజి కొరవ)

డాక్టరు వి. నాగేశ్వరరావుగారు నవాపేటకు తూర్పు 1 మైలులో ఇందుకూరుపేటరోడ్డున ఒక ప్రకృతిచికిత్సాలయమును స్థాపించి యున్నారు, దీర్ఘరోగములన్నిటికిని వారుచికిత్సచేస్తున్నారు. రోగులు చూడండి, యత్నించండి.

• • •

వృద్ధజాతీయవాది, చావిలికొలను నరసింగరావుగారు గత 28 తేదీ అస్తమించిరి.

* * *

మన్నారుపోలూరు దేవస్థానంలో భోగంవాళ్ళకు వేసే పాదంలో వరమపదించిన కష్ణగారుండినారట ఇది భగవత్ప్రసాదము అలేవటీయున్నారు ...దేవిడి అట్ట.

• • •

రాష్ట్రీ మునిసిపల్ వుద్యోగులసభలు 28, 30 తేదీలలో ... అధ్యక్షతన నెల్లూర్లో జరిగినవి కమ్మగా. ఉద్యోగాలకు సంబంధించిన అనేక తీర్మానాలు చేసినపిమ్మట నాటకదృశ్య ప్రదర్శనం జరిగింది.

* * *

కందుకూరులోడ్డు యగ్జిక్యూటివ్‌ఆఫీసర్‌గా ... గట్ల వెంకటసుబ్బారెడ్డి గారిపాలన సుర్తివెన్నెలకాస్తున్నదట అక్కడాగూడా.

* * *

నెల్లూరు కాంగ్రెసుసభ్యులసంఖ్యయీసంవత్సరం 20876 అంటున్నారుమన్నేపల్లి ఎలెక్షన్ మహనూదినాలుగదా!

* * *

ఆరివెలతు విద్యానిధి విషయంలో నా సంఘ— యీలాటి విలతత్వసంఘాలు తమ సంఘీయులవద్ద దప్పు యితరులవద్ద వసూల్లు చేయకూడదనీ, అట్లు చేసేయడం ఏ కులస్థులకైనా - పేదపిల్లలకు సహాయపడటం ధర్మమని నా వుద్దేశ్యం.

• • •

ఓ మునిసిపాలిటీగారూ! భరతనాట్య వసూలు విషయంలో సూపర్వైజర్ కామిషనర్ దొంగా, దొరా అనేవిషయంయికనైనా తేలిస్తే ఆతనికిగాని వర్లిక్కుగాని బాగుంటుంది.

• • •

వ్యాపారబ్రాహ్మణ, వారదాసిరామయ్యవద్ద వడ్డయింజారి పెద్దెలువింపే ఎ. వి. రమణయ్య అనే గుమాస్తావుండినారు. యజమానితాలూకు బాకీవసూలుకు బిలాస్‌పూర్ జిల్లాకు పోయి 8 వేలాదిల్లరదాస్తా చెక్కునూచ్చి. 4200 రొక్కం పోయిందనేతంటస్తే యజమానికివంపాడు. అనుమానంతో కానంపూడిలో ఈగుమాస్తామామ యిల్లు సోదాచేయగా రమణయ్య వ్రాసిన కొన్ని ఉత్తరాలు చిక్కినవి. వాటిలో 420 వాస్తే సంపుతాను మార్చుకొండి అనీ, ఈ బాబులు చించి కాల్చివేయమని వుందట. రమణయ్య పరారీ దబ్బు పిరి తెలియలేదు.

• • •

వల్లరంగయ్యశాస్త్రిగారి మృదుమధుర కవితామృతాన్ని గ్రోలి పారితోషికంవాస్సులు వెంకటేశ్వర శర్మగారు 0.78 ట్లు భూదానంచేశారట కవికి.

వెంకటగిరి సంస్థానంతంటే, వెంకటగిరి ప్రైవేటుమెరుగనిపించాడు పండితకవితోషణలో, భలే!

జై హింద్ సాగరంలో రాజాజీ చిల్లిపడవ ప్రయాణం

అదేమి ఖర్మమోగాని యెప్పుడువచ్చినా రాజాజీ యేటికి యెదురీదటమే! దేశమంతటా, శరవేగంతో, విప్లవవాహిని నుర్గవేసుకుంటూ, సామ్రాజ్యశక్తుల ఛిన్నాభిన్నం చేసుకుంటూ ముందుకు పురుకుతుంటే రాజాజీ పడవ మాత్రము యెదురీదుకుంటూ, వెను కంజవేస్తూంటుంది! ఈ యెదురీత ఆయనకు పరిపాటైపోయింది. అదేమంటే 'అహింస'అని అహింసామూర్తి విద్యుంకును ఆక్రందించుతాడు!

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ పెద్దలు మొదలు, పావలా సభ్యులదాక, ధనాఢ్యులు కుబేరులు మొదలు నిరుపేద రైతాంగంవరకు ఆసేతు హిమాచల పర్యంతం దిక్కులు పిక్కటిల్లునట్లు "జై హింద్, ఢిల్లీ చలో" అంటూ సమరోత్సాహులై "ఖదంఖదం బఢాయేజా" అని కీర్తించుచు, స్వేచ్ఛాతరంగ డోలికల నూగులాడుచుండ, యీ రాజాజీ మాత్రం మద్రాస్ మైలాపురమందు నక్కివోలె, ముక్కు మూసుకొని "అహింసా జప" మాచరిస్తున్నానంటాడు! ఇట్లను టలో అహింసయందు మాకు అవిశ్వాసమున్నదని ఒక్కటితఃమైన భ్రమించరాదని మా పాఠక లోకమును కోరుచున్నాము.

దేముడువరమిచ్చినా పూజారి ప్రసాదించడన్నట్లు అహింసామూర్తి మహాత్మునకు కన్పించని 'హింసా బీజము' జై హింద్ నినాదములో రాజాజీకిమాత్రం గోచరించింది! ఇదే ఆశ్చర్యము.

జై హింద్ మంత్రోచ్చరణ గాంధీయ యుగమున తగదట! అది గాంధీయ పరగామియేగాదట! యిట్టి విపరీతవచనములీ కాంగ్రెస్త కాంగ్రెస్ మాజీదత్తని ముఖతః వినగల్గుచున్నామేగాని, విశుద్ధాత్ములగు జాతీయ విప్లవవీరులవల్ల వినవింపబడలేదు. జై హింద్ మంత్రమందలి దోషము ఆనల్ల కంటిజోడుకు మాత్రమేగోచరమయిందిగాబోలు! 6-1-46 హిందూ పత్రికలో ప్రకటితమైన షానవాజ్ ఢిల్లీప్రసంగమే యీయనకు తగిన జవాబు.

"మనమంతా అహింసాస్త్రధారులమైన కాంగ్రెసు భటులవలె మెలంగుచు, స్వరాజ్యసమరం సాగించవలెను" అంటూ ఒక్కమాటతో జై హింద్ పదమును గాంధీయయుగముతో ముడిపెట్టాడాయన!

అందు, యిక దక్షిణుగారు వినిపించే అందలి నూత్న సాంప్రదాయమేమిటో: అజాద్ హింద్ నేతాజీ సైతం జై హింద్ ఆశయమును, గాంధేయమూర్త చిహ్నములైన 'ఐక్యత, విశ్వాసము, త్యాగము' అని ముచ్చటగ మూడుమాటలలో వర్ణించాడు.

ఈ జై హింద్‌యే సోదర ఇండోనేషియా జాతీయప్రభుత్వ నినాదమగు 'మర్దేకా' పరవనిరా బిల్లుచూ, ఆసియాయందంతట వ్యాపించుచున్నది.

యువరక్తమును, నవభారతిని ఉత్తేజపరచగల అహింసాత్మక విద్యుల్లత-నిజమాడవలయుచో అటం శక్తి-మాత్రమే జైహింద్ కాగలదుగాని, నూత్న సిద్ధాంతచిహ్నమనిగాని, గాంధీయమార్గ విరుద్ధమనిగాని, దేశాన్ని మోసగించబూనుట రాజాజీకి తగదని మాత్రం హెచ్చరించుచున్నాము.

జై హింద్‌కు విరుద్ధవచనములు పల్కుటమంటే, 'ఆసియాయందంతట కట్టలుతెగి ప్రవహించుచున్న జై హింద్ సాగరంలో చిల్లిపడవ ప్రయాణంవల్ల' టమే యన్నమాట! కాన పుడుకుర క్రాన్ని, స్వాతంత్ర్యజ్యోతిని చల్లార్చుటకే తోడ్పడు యీముదనష్టపుపొద్దులొద్దురా, బాబూ వద్దురా! జై హింద్.

యంత్రసామ్రాజ్యతత్వం

'ప్రయివేట్ కాపిటలిజం (ధనికవాదం) మృగ్యమైనంతమాత్రాన ఒకదేశం సామ్రాజ్యవాదదేశం కాజాలదనేది బూజుపట్టినవాదం! అది గ్రంథస్థవాదమేయగును. కాని వాస్తవికపరిస్థితులు తద్విరుద్ధమని ధనికవాదం లేకపోయినా ఆర్థికవిధానంలో లేనప్పటికీ, ఆదేశం సామ్రాజ్యదేశం కాగలదని వాస్తవిక పరిస్థితులు హెచ్చరిస్తున్నాయి. తూర్పుపోలెండును జీర్ణించుకోవటం, పోలెండ్, బల్గేరియా, రుమేనియాలలో 'తీసర్కార్' (దాసోహం) ప్రభుత్వాల నెలకొల్పుకోవటం, అర్ధర్ శేపు కావాలనికోరటం, చైనా తూర్పు రైల్వేలో అర్ధభాగం అడగటం....యివన్నీ రష్యా సామ్రాజ్యవాద చిహ్నములుగాక యేమౌతాయి?

ఇవేగాదు రష్యా సామ్రాజ్యవాదపు కోర్కెలు, టర్కీ, పర్షియాలలో భాగాలకై చిరకాల ఆందోళన, అందులకై నేటి ప్రయత్నాలు, ఇంతేగాక తూర్పు జర్మనీలో దురాశలు....ఇవన్నీ రష్యా సామ్రాజ్య చిహ్నములుగాక, లోకోద్ధరణ చిహ్నము లంటారా యెవరైనా?

ఇది కొత్తరకమైనయంత్రసామ్రాజ్యవాదం, అంతర్జాతీయత మాటున దీని నిజరంగు దాగియున్నది. అంతే....

ఈ యంత్రసామ్రాజ్యవాదము, అమెరికా తెల్ల సామ్రాజ్యవాదము మధ్య ఘర్షణతో మూడవ ప్రపంచయుద్ధం ప్రారంభమై, ముప్పయి సంవత్సరాలపాటు ప్రపంచంలో అగ్నిజ్వాల ప్రజ్వరిల్లుతోంది. ఈ యుద్ధంలో యేపక్షము జయమందదుగాని నాగరిక జీవిత విధానమే నాశన మౌతుంది. ఆ సంగ్రామ కాలమందు బ్రిటన్‌లోని పెద్దపట్టణాలన్నీ అటంబాంబు ప్రయోగంతో ధ్వంసమైపోతాయి" విఖ్యాత తత్వవేత్త బెర్ట్రాండ్ రస్సెల్ జోస్యం. (ఆధారం మాడరన్ రివ్యూ 1946 జనవరి)

అటంబాంబు ప్రయోగం కవకాశంలేని గ్రామ నాగరికతే శరణ్యమని గాంధిజీఅంటున్నదందువల్లనే గదా!

రష్యా సామ్రాజ్యవాద దేశమని రస్సెల్ మాత్రమేగాదు, బుద్ధిగలవారందరు అనేదే; సిరానంచేదే. మాస్కో మానసపుత్రులు 'కాదు'ని యెంత కాకిగోల చేస్తేయేం!

విఖ్యాత అంతర్జాతీయ వ్యవహర్త, ప్రపంచానికే శిరోభూషణం అని గాంధీజీచే కొనియాడబడిన జవహరలాల్ నెహ్రూసైతం దీననే వుదయపురంలో జరిగిన అఖిలభారత సంస్థానప్రజా మహాసభాధ్యక్షపీఠమునుండిపల్కిన యీ బంగరు పల్కులగూడ నాలకించండి. రష్యా సామ్రాజ్యవాద నిజస్వరూపం విదితమౌతుంది.

"ప్రపంచ భవితవ్యమంతా ముగ్గురు పెద్దన్నల చేతుల్లోవుంది. అందు ఒకరు వృద్ధమ్మే! అది బ్రిటిష్ వృద్ధజంబూకం! ఇక పోతే యిద్దరు నికార్సు పెద్దలు. వారు అమెరికా రష్యాలు. ఇరువురు బలవంతులు. వేర్వేరు మార్గాలైనా సామ్రాజ్యవిస్తరణాకాంక్షులే. వారి ఆశయాలువేరు. వారి ఆర్థికవిధానములు విరుద్ధతత్వములుగలవి!

ఇద్దరుగూడ తమస్థితిని భద్రపరచుకొని, బాగుపరచుకొని, ప్రాబల్యవిస్తరణకు ప్రాకులాడుతున్నారు. ఈవిధానంలో సోవియట్‌రష్యా అనేక వుపరాజ్యాలు నిర్మించుకొంది. బ్రిటనే చేసినమంచిఅల్లా యేమంటే, తూర్పుయూరప్‌లో 'జమీందారీ విధానము'ను మాత్రము తుదముట్టించింది!

ఇక అటునుంచి మధ్యప్రాచ్యముకేసి కన్నుతెరిచింది. ప్రస్తుతము ఇరాన్‌పై దృష్టి సారించింది, తూర్పున చైనాపైనా కన్నువేసింది: చైనాలోజరిగిన అంతర్యుద్ధమనబడిన 'అంతర్నాటక రంగంలో' తెరవెనుక యీ 'సామ్రాజ్యశక్తుల' చెయ్యివున్నది!"

ప్రభుత్వ ప్రణాళిక

'పుట్టినవ్వాళ్ళకు పురుషుడు యిత్తుంచేశాడన్నట్లుంది కేంద్రప్రభుత్వం ఆలోచించుతున్న వ్యవసాయ ప్రణాళిక. అరచేతిలో వైకుంఠంచూపి, తీరా అంతాపూర్తక్కి అనివెంపగల దౌర్జన్యం సామ్రాజ్య పెత్తందారులకే తగువనుటకుగల అనేక నిదర్శనములకు తోడు యిదొకటి! అంతకన్నా అందు నిశిష్టత గోచరించుటలేదు సరిగదా. గ్రామీణ ఐక్యజీవితమును ఛిన్నాభిన్నం చేయుటకిది మరియొక కుట్రగాదే యను శంకకు కారణభూతమౌతుంది సూక్ష్మముగా ఆలోచిస్తే.

ఆహారాలంగా రైతులు, వ్యవసాయకూలీలుగూడ ముక్తకంఠంతో రెండు నినాదాలను లేవదీశారు. అవి "ధాన్యాదుల కనీసధరలు, కూలీలకు కనిష్ఠవేతనముల నిర్ణయము" ఈరెండు నినాదములను అవిభాజ్యం రైతాంగ ఆర్థికవిధానవిజయము, గ్రామీణ నాగరికతా వికాసతలకు పైరెండునినాదముల మేళవింపేశరణ్యం.

ఈరహస్యము నెరింగిగూడ, కావలెనని గ్రామజీవిత పరశిలో తుపాకీ దెబ్బతీయుటకే సామ్రాజ్యవాద ప్రభుత్వం పాచికలు వేస్తున్నది! అందు యీ కాంగ్రెస్త వ్యవసాయ ప్రణాళిక ఒకటిమాత్రమే.

రైతులకన్నిరు అడుచునట్లు ధాన్యాదులకు కనిష్ఠధర నిర్ణయసూత్రము నామోదించిందేగాని, కూలీల కనిష్ఠవేతన నిర్ణయమును ఆలోచించనేలేదు! అంటే రైతు—కూలీలమధ్య (రైతాంగవర్గమందు) పొరపులు తెచ్చిపెట్టే పాచికేయిది! తనకు కావలసిందే అది!

కావునే ఈప్రభుత్వము తలపెట్టే ప్రణాళికలన్నీ, వాస్తవిక సమస్యల పరిష్కరించేవికావని, అసమగ్రమైనవి మాత్రమేనని నెహ్రూ, రంగాజీలు మందిపడుచుంటారు.

దేశసౌభాగ్యానికి దేశకళ్యాణానికి, సర్వజన సుఖములకు ప్రణాళికలు తయారుచేయటం చేతగాని ప్రభుత్వాన్ని 'క్విట్ ఇండియా' అని గర్జించుటలో ఇక తప్పేముంది.

రైతులను లాలించి, జాతీయశక్తుల సన్నగిల్లచేయుటకు ప్రభుత్వంపన్నిన యీ మాయాపాశమోహాలై రైతులు స్వధర్మమును విస్మరింపజాలరని హెచ్చరించుచూ, అందరు శ్రామికుల (రైతు, కూలి, ప్రజావర్గాల)కు ఆనందకరమౌ కాంగ్రెస్ ప్రణాళికనే దేశము, రైతాంగము ఆత్మీయముగ యెంచవలెనని రైతాంగమును కోరుచున్నాము. ధాన్యాదుల కనిష్ఠధరలు చేకూరుతాయిగదా అని సంబరపడక, కూలీల కనిష్ఠవేతన నిర్ణయ ఆందోళనలో, కూలీలకు అండగావుండి, రైతాంగవర్గఐక్యతను నెల్లదించుట ధర్మమని మా రైతుసోదరులకిదే విజ్ఞప్తి.

కెరటాలు

"బోస్ మరణించినవార్త యదార్థమే"

—షానవాజ్ ప్రకటన.

ఆమాట ఎవరుచెప్పినా నమ్మకీదేశం. అనేకాటియ వచ్చి తాను మరణించినట్లు ప్రకటిస్తేతప్ప. ఆయన మరణించినాడనేవార్తను విశ్వసింపరు!

* * *

"గ్రామసీమలందు 20 లక్షల యిళ్లు". శిథిలమంతెమూడి మోసపోతారేమో! ఎనుంత పై చిలుకున్నాయి యీదేశంలో గ్రామాలు!

* * *

"ప్రపంచ సుహృద్భావానికి క్షేమ మేర్పడినట్లుంది"

పార్లమెంటరీ రాయబారవర్గ సభ్యుడు నికల్సన్ యీ కౌటకమునుసు బెంగాల్ క్షామకారకులే కాస్తేగదా!

* * *

"జనసంఖ్యతో పోల్చిచూస్తే. రాజకీయ ఖైదీల సంఖ్య స్వల్పమే"

అదే నికాల్సన్

సాగర, పర్వత పరివృత భారతదేశమే ఒక విశాల కారాగారం మిత్రమా!

* * *

వాళ్లను జైళ్లలో పడవేయమని హోమ్ యిస్తే అనేకమంది రాయబారసభ్యులు జైళ్ళను చూడాలనే కుతూహలురైయున్నారు"

—రాయబారనాయకుడు రిచర్డ్సు.

మందిగా మెలగకపోతే ఆ రోజులు వస్తాయనే భయమొకటి వున్నందుకుమాత్రం అభినందించవలసిందే!

* * *

"మీ పత్రికలుచూస్తే. పరువకములైన పోరాటు ఉన్నట్లు సంక్షోభం లేనట్లుతెలుస్తున్నది"

—గోరెన్సన్ మాట.

బోర్ రాగాలాపన మొదలుపెట్టటం కాదుగదా!

బోర్‌పాటతో క్రిప్సు ఇకరావల్సివస్తాను, జాగ్రత భారతమిత్రుడా!



BOMBAY TABLET MFG. Co
P.O. BOX 2092 BOMBAY.

బీటా - క్యాఫిన్
అన్ని తలనొప్పులకు
జ్వరానికి
నమ్మకంగా పనిచేస్తుంది.
3 బిళ్లల పొట్లం 1 అణా.
అన్నిచోట్ల దొరకును.

పక్షవాతమునకు-
PARALYSIS CURE (Regd)
మా మందు అమోఘంగా పనిచేస్తుంది. ఆవ్యాధి బాధనుండి మిమ్ముల విముక్తులజేస్తుంది. దిగులుపడనవసరంలేదు. వారం మందు రు 7-0-0.
డాక్టరు బొమ్మా కేశవులు
(పక్షవాత స్పెషలిస్టు) వంతపేట - నెల్లూరు.

TONSINOL
For Tonsils
టాన్సిల్సుకు ఆపరేషన్ అవసరం లేదంటే, ఆపరేషన్ చేయించుకొని ప్రాణాలకే ప్రమాదం తెచ్చుకోవడం దేనికి?
అపరిమితమైన బాధలకు గురికావడం దేనికి?
నిరపాయకరమైన మా "టాన్సినాల్" వుపయోగిస్తే గొంతు కంఠం బాధ పూర్తిగా తగ్గిపోతుంది. 8000 కేసులకు పైగా ఇప్పటికి నయమైనాయి.
"టాన్సినాల్" అన్ని మందులషాపుల్లోను లభిస్తుంది 40 రోజులకు రు. 9/-; 20 రోజులకు రు. 5/- వి. పి. ఖర్చులు 0-14-0 ప్రత్యేకం.
టాన్సినాల్ లెబరేటరీ
53, గోవిందప్పనాయకన్‌వీధి, జి. టి. మదరాసు

ఈశ్వర రక్తపురుషలేహ్యం
ఆంధ్రదేశ మునందు మొదటనుండియు ప్రసిద్ధికెక్కినది.
ఈశ్వరఫార్మసీ, రాజమండ్రి.

సాకరియా సుగంధ వక్కపొడి
రుచ్యానన భోగొట్టును.
శీఘ్రక్తిని(?)...
—)అందరుమెచ్చును(—
విక్రేతలు:
దిసాకరియా పెర్ఫ్యూమరీడిపో,
201 గిడ్డంగివీధి-నెల్లూరు.
సబ్ఏజంట్లు ఫోర్ఏజెంట్లు:
ఫెన్షెల్ ప్రాడక్ట్సు కంపెనీ,
13, నారాయణమొదలివీధి, జి. టి. మద్రాస్.

ఏజన్సీలకు మనవి

కాగితం యిబ్బందివల్ల చందాదారులకే బహు కష్టంమీద పత్రికనంపుచున్నాము. కావున కొన్ని యేజన్సీలకు కాపీలంపు కోలేకున్నందుకు క్షమింపండి.

—మేనేజరు.

కరువు: కొర్దు సమాచారం

మీమీ గ్రామాలలో తాలూకాలలోగల కాల పరిస్థితులను గురించి—పంటలస్థితి, పశుగ్రాసం, కూలీలస్థితిగతులు, ప్రస్తుతం ధాన్యంస్థితి జలాధారాల పరిస్థితి వివిరముగా ఒక్క కార్డు మీద క్లుప్తంగా వ్రాసి పంపండి. అన్ని వివరములను జతచేసి, జిల్లాలో కరువు పరిస్థితులను ప్రకటిస్తూ అధికారులను కదలించుదాం.

—జమీన్ రైతు

జమీన్ రైతు

11—1—46 :: శుక్రవారం

స్వాగతం!

రెండు శతాబ్దాల అనంతరం, పార్లమెంటరీ సుహృద్భావ రాయబారవర్గం వచ్చిన ఈ శుభసమయమందిదే వారికి మాస్వాగతం. బ్రిటిష్ పరిపాలనపట్ల సుహృద్భావానికీ ప్రపంచమందు దుర్భిక్షమేర్పడినదను యదార్థమును వచించిన వారభినందనీయులు.

మూడు శతాబ్దముల సామ్రాజ్య పరిపాలనా భారంతో, కృంగి, కృశించి, అకొన్నకడుపులతో చింకిగుడ్డలలోంచి, తొంగిచూచే ఉష్క శరీరాలతోవున్న భారతప్రజలు మీకేరీతి వుచితస్వాగతమీగలరు?

బ్రిటిష్ సామ్రాజ్య రథచోదకుల ధర్మాన, అవిద్య, అజ్ఞానాంధకార పరివృతమైన భారతి, అనేక దశాబ్దాలుగ విజ్ఞానపథమైన స్వాతంత్ర్య మార్గమువైపు పురోగమించుటకుచేసిన ప్రయత్నములను, తుపాకులతో, మరఫిరంగులతో మట్టుబెట్టి, ప్రజాతంత్ర వ్యవహార నిర్వహణమందు శిక్షణగరపెదమని, నవనాగరికతను నేర్పుతామని తీసికొచ్చి వచ్చాలతో కాలము దాటవేసి, కట్టకడకు క్రిప్స్ చేతిమీదుగా సైతం మత్తుమందు చల్లజూచిన బ్రిటిష్ సామ్రాజ్య పరిపాలనా విధానము పట్లభారతీయుల సుహృద్భావము కరువేర్పడినదంటే, దానికి భారతీయులు కారకులు కారని మాత్రంఖంతటనైన గుర్తింపనగును.

భారత సౌహార్దాన్వేషణమందు, మీరు 'క్విట్ యిండియా' రాచమార్గమునువీడి, 'మతకలహములను పాత ముండ్లదొంక'నే నడచితిరా—సౌహార్దము లభ్యమగుటెట్లు? సౌహార్దమునకేర్పడిన కాటకం అన్యథావాన్ని దాల్పనుసుమా!

జాజ్వల్యమానముగ, వెల్గిందుచున్న భారత స్వాతంత్ర్యజ్యోతిని చేజాపి, ఢిల్లికి పరుగులిడుచున్న ఓర్మిమాలిన భారతవిప్లవ సింగములను, యీ జైహింద్ యుగమున, మాటలతో, మంతనాలతో, కాలయాపనతో ఆపజాలరు! అది మీ రాయబారోద్దేశమగుచో, తీరని ఆశాభంగమే కల్గును.

ఇదొక యుగముగ, స్వాతంత్ర్యతృష్ణా వేశంతో, గడుపుచున్న భారత ప్రజానీకమును 'క్విట్ ఇండియా' సూత్రాచరులై, సంతృప్తి పరచగల్గినపుడే సౌహార్దము లభ్యమగును.

నెల్లూరుజిల్లా జమీన్ రైతు మహాసభ

నాయుడుపేటలో జనవరి నెలాఖరున జరుగును.

9 తేదిన నాయుడుపేటలో బద్దెపూడి పేరారెడ్డిగారి అధ్యక్షతన తాలూకాప్రముఖులంతాగూడి, పెల్లెట్టి వెంకురెడ్డిగా రధ్యక్షులు, ముప్పాళ్ళ పట్టాభి రామరెడ్డిగారు కార్యదర్శి, మరి పదముగ్గురు కార్యనిర్వాహకులుగల ఆహ్వానసంఘము నేర్పరచారు.

నెల్లూరు ముచ్చట్లు

క్షమాపణ

ఎన్నోవిషయాలు పాఠకులకు వినిపించవలసినవి మ్రగ్గిపోతున్నవి. తాముగూడా వాంఛిస్తున్నారు. కాని కాకితంకరువు తీరలేకేస్వామీ. రెండుముక్కలు హెచ్చుగావ్రాస్తే ఎడిటరు స్థలంలేదంటాడు. "శీర్ష మంగ్లే సురభిశిరమ్" —క్షమించండి.

ఎలెక్షన్లు

కందుకూరు డివిజనుకు పార్లమెంటరీ బోర్డువారికి పెరుమాళ్లనాయుడు, మిట్టపల్లి రాధా కృష్ణయ్య, బొమ్మా శేషురెడ్డిగారలు దరఖాస్తు పేశారట. ఆడివిజనులో దరిశి, పొదిలి, మార్కెల్ల, పామూరు, చుండి, మున్నగు జమీందారీ విస్తీర్ణం కావలసినంతవుంది. వారిబాధలు, వారికష్టాలు అనంతం. కావున జమీందారీపద్ధతి రద్దుకు కృషిజరిగే యీ కష్టదినాల్లో వారికి నచ్చిన గట్టిమనిషి ఒకరు కావాలె. అందుకనే నెల్లూరుజిల్లా జమీన్ రైతు సంఘంవారు చుండి జమీన్ రైతు పెరుమాళ్ళనాయుడుగారి పేరునే సూచింపారు. దీనికి అక్కడ కాదనేవారుగూడా ఎవరూ లేరు. ఇతర డివిజనువారికి అక్కడ అవకాశం ఇవ్వడంగూడా ఎంతమాత్రం తగనిపని. కాన యితర వాంఛలు వీడి వారినే యెన్నుకోవడం ధర్మం.

కావలి డివిజను:— గోపాలురెడ్డిగారొక్కరే దరఖాస్తుపేశారు కాబట్టి ఇక అర్గుమెంటు అవసరంలేదు. బొమ్మా శేషురెడ్డిగారి దరఖాస్తు యీ డివిజనుమీద వదులుకొన్నారటలేండి!

నెల్లూరు డివిజను:— వెన్నెలకంటి రాఘవయ్య, వంగల్లు కోదండరామిరెడ్డి, ఓరుగంటి వెంకటసుబ్బయ్య, పొణకా కనకమ్మగారలు పేశారు. నేనేమి వ్రాసినా నామిత్రులు రాఘవయ్యగారు సహృదయంతో స్వీకరించలేరు కాబట్టి నా యభిప్రాయం చెప్పకుండా వదులుకొంటున్నా ప్రస్తుతం.

గూడూరుడివిజను:— బద్దెపూడి వెంకటనారాయణ రెడ్డి, కె. ఎల్. నారాయణరావు, ఛాన్నలూరు వీర రాఘవరెడ్డి, ఆస్కా రామయ్య, పొణకా కనకమ్మగారలు యిక్కడ అభ్యర్థులు. ఇక్కడ మేము అన్ని విధాలా వెంకటనారాయణరెడ్డిగారినే చివరదాకా బలపరుస్తాము. దానికికారణాలు బహిరంగంగా చర్చింపవీలులేనివి. వెంకటగిరితాలూకాలో కొందరుమాత్రం కె. ఎల్. నారాయణరావుగారిని సపోర్టుచేస్తున్నమాట నిజం. మేము నారాయణరావుగారిని యీ దఫాకు వదులుకొమ్మని హృదయపూర్వకంగా కోరుచున్నాము. అట్లా తాను వదులుకొనుటకు యిష్టంలేనియెడల పార్లమెంటరీబోర్డువారి తీర్మానానికి ఎదురుజూస్తూ, ఈలోపల రైతులలో చీలికలురాకుండా ఏకాభిప్రాయంతోనే కదనదిచేట్లు కృషిచేయమని శతవిధాలా ప్రార్థిస్తున్నాము. ఫిబ్రవరి పూర్వపక్షంలోనే పార్లమెంటరీబోర్డు పరిష్కారం జరగవచ్చు. ఆతీర్మానానికి అందరం బద్ధులమేగదా! అలాంటప్పుడు యీలోపల రైతులలో చీలికలురావడం అనవసరంగదా! యీ స్పర్ధలకోసం జమీందారీసర్పం కాచుకొనియున్నది. జాగ్రత్తసుమండీ!

* * *

మేము యింతత్యాగంచేశాము, అంతత్యాగంచేశాము, అని కొందరు కాంగ్రేసువ్యక్తులు అంటుంటారు. వీరిత్యాగం యీ శాసనసభ్యత్వాలకోసమేనా? అట్లయితే గాంధిగారికంటే త్యాగంజేసినవారు లేరుగదా! ఆయనకేమిస్తారు చెప్పండి? యివి క్రిందిఅంతస్థులోని వ్యక్తులు వాడుకొనేమాటలు. ఇతరులు మీ త్యాగాన్ని పొగడవలెగాని, మీరు మీత్యాగాన్ని ట్రంకురోడ్డు గణంబద్దతోకొలిస్తే అంగుళంకంటే హెచ్చవారౌతారు. అద్సే! యివేనా మీరు మాట్లాడుకోవలసినవిషయాలు? శాసనసభా మోహిని ముఖన తుప్పనపూశాదే. ఆ మహాశయుడు ఎన్నియోజనాలెత్తు పెరిగాడో తెలుసునా? త్యాగమంటే ఏందో యిప్పటికైనా అర్థంచేసుకోండి.

ఎక్సైజు ఆఫీసరు

"మూర్ఖోనరు, కనరు, వినరు"

వీరన్నాచారిగారి పాకం: ద్రాక్ష, కదళీలనుండి మారి తీగలపాకంతో బడ్డది. ఈర్ష్య, అసూయ, ద్వేషం యివి త్రివేణి పక్షపాతరూపంలో పరిణామమొందినవి. మళ్లై సంగీతసభ టిక్కెట్లు, అర్చనేత టిక్కెట్లు, విశ్వబ్రాహ్మణసిది టిక్కెట్లు, యివి ఆయన మంచితనాన్ని మంటగలిపినవి. 15 వేల రూపాయలైంది. కాబట్టి ఇంతటనైనా విశ్వబ్రాహ్మణసిది టిక్కెట్ల వ్యాపారంగాలించి, వస్త్రవ్యాపార సంఘం వారిని చీలదీద్దామనే దురూహను కట్టిపెట్టి, ఆ సంఘంవారు విన్నయించిన ఏన్వాసీరు కమిటీవారి సూచన ప్రకారం గుడ్డలకోటాను నిర్ణయించి, నోషు గల్లవ్యక్తులను సన్మానిస్తామనే దురభిప్రాయాన్ని మార్చుకొని, మంచిపేరుతో వాలుకొమ్మని నా వినయపూర్వకమైన సలహా, అట్లాచేయలేకుంటేనా, కలపి బెట్టి మొహందప్పిస్తే మరీశ్రేష్ఠం. "అధికారాంతమునందు జూడవలయునా ఆ అయ్య సౌభాగ్యముల్" అన్నారు, అప్పుడు, యిప్పుడు, రేపు, ప్రజాదరాన్ని చూరగొన్నవాడే ఉద్యోగి. మిత్రుడుదప్ప ఇతరులెవ్వరూ యింత కఠినసలహా యివ్వలేరు. ఈమహా సంక్రాంతి పుణ్యకాలంలో మిత్రునిమాటవిని ప్లేటు మారిస్తే అందరూ జోహారులిచ్చేవారే! నచ్చితే యీ మిత్రుని సలహాను సహృదయంతో స్వీకరించండి. నచ్చకపోతే యెడంకాలితో తన్నివేయండి. నన్ను అన్యథా భావించకండి. నేను అద్దంలాంటి వాడను. నాకు స్వలాభశక్తిలేదు. ప్రతిబింబింప చేయడమే నాపని. నమస్తే.

గుడ్డలవర్తకుల సంఘసభ

ఈసభ 6 తేది జరిగింది. తదితిమార్లుగూడావచ్చారు. అసలలో—

ఎ. సి. సి. క్లాసులుగా విభజింపి కమిటీ తీర్మాన ప్రకారం కోటాను పంపకం చేయవలసినదనియు, కోరాగుడ్డను మెట్టాదురకముల మాదిరి లింకింగు పద్ధతిలో పంపకం చేయవలసినదనియు, మిల్లుగుడ్డను అర్ధకమునకు పోనివ్వకుండ రిటైలుదార్లకు సప్లయిచేయించవలసిందనియు, డిపార్టుమెంటును కోరుచూ తీర్మానించిరి. డిస్ట్రిబ్యూషను కమిటీకి 6 గురు సభ్యుల నెన్నుకొనిరి.

* * *

వితంతువులకు తెల్లమల్లు వగయిరాలు దొరకడం లేదట. కావున నారలపేర్లు వ్రాసిపెట్టుకొని సరుకు రాగానే ముందుగా వారికివ్వవలసిందనీ, హోల్‌సేల్ వర్తకులు, చిల్లరవర్తకులకు సక్రమంగాతెలిపి, పంపకం పట్టిప్రకారం 7రోజులలోపల వారుతీసుకవెళ్లకపోతే, పాత కాతాదార్లకైనా అమ్మి తెలియపర్చమనీ ఎక్సైజు ఆఫీసరు తెలుపుతున్నారు.

రేటుపేయర్లసభ

మునిసిపల్ పన్నుల బాధితులసభ 13 తేది సా॥ టవునుహాలులో జరుగుతుంది.

రెడ్‌క్రాస్

క్షుత్పోషణ కేంద్రానికి కనిగిరిలో రు 500, కావలిలో రు400 బెజవాడ రామచంద్రారెడ్డిగారు రు100లు రొక్కముస్నూ, ఏకెర్ల వెంకటనరసింహులు అరబస్తా, , చక్కెరరెడ్డి 3 పీశలు చక్కెరయున్నూ, కెట్టినరి 13 శేర్ల రాగులు, ప్రేంసంఘంవారు 12 దీరెలు, 25 జాకెట్లు 10 గజాలగుడ్డ, శ్రీమతి రాజం రామస్వామిగారు నూనె, దుప్పటిలు, పండ్లు, చెంగన్న నారింజపండ్లుయిచ్చి సహాయపడిరి. "రేటులకు తొడవుదానము" అన్నారు.

ఇరిగేషను బోర్డు

నెల్లూరు ఆనకట్ట భూములకు సేటినష్లయి సరిగా లేనందున, కనిగిరి రిజర్వాయరునుంచి నీరు ఇప్పించాలనీ కె.సి కెనాల్ (తుంగభద్ర) నీటి సియేరుపెన్నకు తెప్పించేయేర్పాటు చేయాలనీ, సోమశిల దిగువ భాగంలో మేటిఆర్కట్టలు తీసివేయించాలనీ 27 తేది యిరిగేషను అడ్వయిజరీబోర్డు కోరుచూ తీర్మానించింది.

అవీ-ఇవీ

లకిలారీ డబ్బు మూలగుచుండే వెంకటగిరి ప్రభుత్వానికి, బ్రిటీషు ప్రభుత్వం 1½ లక్షలు అప్పు యిచ్చిందట చెరువులు బాగుచెయ్యమని. 70 చెరువులదాకా బాగుచేస్తున్నామని పట్టీయిచ్చారట దివాను

చిత్రజగత్

*

'స్వర్గసీమ'

వినాయకలో "శాతావిగరువతీం ఐతేహం"తో ప్రారంభమై. 'మంచిదినముచేసు మహారాజాశరస్వతి' ప్రేక్షకులనంతా ఆహ్వానిస్తున్నది కమ్మనికంఠంతో, 8 కేంద్రాలలోగూడా.

హేమారెడ్డి 'మల్లమ్మ'

14 తేది ఆరు కేంద్రాలలో దర్శనం. 'కోటరిక' మంటే యేమిటో రుచిచూపుతుందిమల్లమ్మ.

వారు, కర్చులలెక్క చూపకాడుగాని చెరువుకట్టలమీద మట్టిపడేదిమాత్రం హుళక్కి!

* * *

కోఆపరేటివ్ ర్యాంకియొలెక్షనుజరిగింది 4 తేది. అధ్యక్షుడు పాత దశయ్య, ఉపాధ్యక్షుడు కొత్త దశయ్య. ఇంతవరకూ బాగానేవుంది. బ్యాంకి అంతా కాంగ్రెసుమయంచేసి, ఒక బ్రోగాంయిచ్చి, వారిచేత పనిజేయించమంటాను.

* * *

సోమరాజుపల్లె పంచాయితీబోర్డును 8 మాసాలు రద్దుచేశారు. ఇది గ్రామానికి నామూషీ

* * *

అగ్రికల్చరల్‌ఫారం బుచ్చిరెడ్డిపాళానపెట్టమంటాడట మన బెజవాడ రామచంద్రారెడ్డిగారు. "నాకాయుష్యం, నా కారోగ్యం, నాకుధనం, వీకు ఋణం" నెల్లూరులపురాలోవుంటే జిల్లాకంత సెంటర్‌గావుంటి రైతులకంతా ఉపకరిస్తుందిగాని, బుచ్చిలోవుంటే యే కోదండరామస్వామికో, యే జన్నవాడ కామాక్షితాయికో తప్ప మరెవ్వరికీ వుపయోగించదు.

* * *

మొన్నటి ఆదివారంనాడు టవునులో కాఫీహోటళ్ళన్నీ సఫాయిగా మూశారుపనివాళ్లశంపుకోర్కెకారణంగా. ఏకాదశినాడుమూస్తే బస్తాలుఖోతియి ఆరోగ్యమన్నా కుదురుతుందంటాను నేను.

* * *

జాలిరిలసుపత్రి చిన్నదాక్షరమ్మ ఇంటివద్దనుంచి గూడా మందులుతెచ్చి యింజెక్షనులు జేస్తున్నదా? పిల్లి కళ్లుమూసుకొని పాలు తాగుతున్నదన్నమాట. వారేవా!

* * *

టిక్కెట్లమ్మకంగోలం మితిమీరిపోతున్నది. వెంకటగిరిక్లబ్బు సహాయార్థం వెంకటగిరిలో నాటకం. నెల్లూరుపోలీసంతా ఇక్కడవీధుల్లోబడి నిర్బంధంగా టిక్కెట్లమ్మడం. ఏమిగ్రహచారంరా దేముడా! ఇంతటికి అవి పబ్లిక్ క్లబ్బాగూడా కాదంటోయ్!

* * *

పెనుబల్లి జాతరలో మన అహింసాజాతర రాయుడు కురుగంటి రాఘవరెడ్డి అమోఘకృషి చేశారంటారు. ఏనుబాకృషి! ఒకరున్నపోతు, 126పొట్టేళ్లు, 200 కోళ్లు బలిఅయినవి అమ్మవారికి, గ్రామస్థులకు చేరి. ఇక మనరెడ్డి రక్షించినదేమిటి. నేలమట్టి, పేలపిండీనా?

* * *

ప్రభాకర ఉమామహేశ్వరపండితులు నెల్లూరులో హిందూమతాధిక్యతమీద హేతువాదులకు వ్యాక్తలుగా, సోదాహరణ పూర్వకంగా అమృతధారలు కురిపిస్తున్నారు ఉపన్యాసమనేపేరుతో. విద్యార్థులారా మీ కాలేజిరల్లో నిండవయ్యా!

* * *

బుచ్చి హైస్కూలులో, స్కూలుఫైనల్ విద్యార్థులు హనుమారాజశింగు, సుబ్రహ్మణ్యం అనేవారలు ఫీజు ఆలస్యంగా 7 తేది తెచ్చారని పరీక్షకు అనర్హులన్నారట. సుబ్రహ్మణ్యం మాత్రం జిల్లా బోర్డు జమాన పుణ్యాన రక్షింపబడ్డాడట. సింగుకు మాత్రం హుజూమర్. ప్రధానోపాధ్యాయుడే యీలా పక్షపాతి అయితే యిక యేదేముంది బట్టుకొని ఏడ్వమంటారు?

* * *

కోవూరు తా॥ వడియరాజులమహాసభ 31 తేది బొమ్మా శేషురెడ్డిగారి అధ్యక్షతక్రింద జరిగింది. చిన్నయ్యమాట్లాడెను కాంగ్రెసు చరిత్రనుగూర్చి.

చిన్నయ్య బొంతలపాలెం మున్నగు గ్రామాల్లో సంచరించి ప్రజాప్రబోధము గావించెను.

* * *

రేటాల మాలవాడలో కలరాబడ్డది. ఆరోగ్యశాఖవారిని పరుగెత్తమంటున్నాము కనుపూరు రమణారెడ్డి.

—కొంద 7 వ పేజీలో

అన్నపూర్ణయింటిలో అన్నమే కఱవాయెగా!

నెల్లూరు, రాయలసీమ జిల్లాలలో దుర్భర కాటక పరిస్థితి

అనంతపురం, బళ్లారిలో

రాయలసీమను క్షామదేవత వీడిపోలేదు. కడప జిల్లాలోనేగాక, అనంతపురం, బళ్లారి జిల్లాలలోను ధాన్యానికి తీరనికొరత యేర్పడి కాటకం బయలుదేరింది. బళ్లారిగ్రామాలలో బియ్యం బస్తా ధర రు 75 దాటిపోతున్నది.

తక్షణం ప్రభుత్వం కరువునివారణకు పూనుకొని. మరొక దుర్భరక్షామంరాకుండా కాపాడాల. రేషనింగ్ యేరియాలో యిచ్చేబియ్యంలో శేరుకు నవటాకు శెల్లరాళ్లు, మట్టిబెల్లాలు వున్నాయట. పుచ్చుకొన్న రేగాని పచ్చకొన్నలు దొరుకుట దుర్లభమట, దీనివిషయమై ప్రకాశం, పట్టాభి ప్రభృతులు చేసిన ప్రకటనలు (ఆంధ్రపత్రిక 9-1-46) గుండెచీలు జేస్తున్నాయి.

కడపజిల్లా కరువు.

కడప జిల్లాలోను కరువు పరిస్థితులేర్పడ్డాయి. కరువు నివారణ ప్రయత్నాలు, శిస్తు రిమీషన్లు ఆలోచించవలసిందిపోయి, రూపాయికి అర్ధణాదొప్పున శిస్తు హెచ్చించినట్లు గ్రామాలలో చెప్పువాయిందారు. ఇదే రైతుప్రేమంటే. అని కడపజిల్లా రైతుకాంగ్రెసు సహాయకార్యదర్శి పి. గంగ్రాయుడుగారు విమర్శిస్తున్నారు.

'అన్నపూర్ణయింటిలోన అన్నమే కరువాయెగా' అన్నట్లుంది.

"భవతాం. భిక్షాందేహి" అని అన్నార్తయై పరాయిదేశాలకు కొంతి రామమూర్తిగారు పరుగులిడవలసివచ్చిన దుస్థితి చేకూర్చిన ప్రభుత్వమైఖరి పరిపాలనా విధానమును విమర్శించుటకు పదజాలం చాలటంలేదు.

నెల్లూరుజిల్లాలో

రాపూరుతాలూకాలో అనేక గ్రామములందు ప్రజలు ఏకాదశీ వ్రతావలంబకు లయ్యారు, విధికృతమా? బియ్యంగింజదొరకనిపరిరతమా? పశుగ్రాసమ్మృగ్యం. పంటలు మాడిపోయినాయి. పంచాయితీ ప్రెసిడెంటు వారైన పుల్వరిని యీమేటికైన రద్దుచేసేట్లు కలెక్టరుగారు చర్యతీసుకోవాల. రిమీషన్లనిప్పించాలి.

కరువులో అధికమాసమన్నట్లు, పశువులజాడ్యం గూడ బయలుదేరింది రాపూరుగ్రామంలో డిసెంబరు మధ్యలో ప్రారంభమైన యీ "పిల్లనరుకు" అను వ్యాధికి సుమారు 50 పశువులు ఆహుతియైనాయి. పశువుల డాక్టరుగారువచ్చి 20 తేది 200 పశువులకు మాత్రమే యింజక్షన్లు యిచ్చారు. మిగిలిన 850 పశువులగతి యేమిగానో అని తల్లడిల్లుతున్నది రైతాంగం!

రాపూరు తాలూకాలో ఆహారపదార్థముల వ్యాపారం కట్టుదాటులు కల్గిలేనందున, వ్యక్తుల చేతులలోనే వున్నందున, ఇతర ప్రదేశాలనుండి సరఫరాలు లేనందున, దొంగబజారు తలెత్తింది. గ్రామాలలో క్షామదేవత ఉగ్రరూపందాల్చిందనే చెప్పవచ్చు.

అసలే ఓటిచెరువులు. దీనికితోడు వర్షాలువున్న, వాటిని తెచుకొనుటకైనా నీటిబొట్టులేదు. అనావృష్టిబాధ దీనికితోడై, పంటలు మాడిపోతున్నాయి. గ్రామీణులలో, కూలీలలో నిరుద్యోగం ప్రబలింది. రాపూరు- పెనుబర్తిరోడ్డు పనిని, రాపూరుతాలూకాకు అన్నలిఖ పెట్టగల "పులింద్రకనం" స్కీమును, యింతటనైన ప్రారంభించి, కరువు బారినుండి కాపాడుట అవసరం. ఈ స్కీముకై 20 సంవత్సరాలనుండి ఆందోళన జరుగుతున్నది.

సూళ్లూరుపేటతాలూకా దక్షిణ గ్రామాలు అక్కంపేట, అంతిగుండాలం, వేవిగుంట, తడ, రామాపురం కాదూరు గ్రామాల ఆహారపరిస్థితి అసంతృప్తికరముగనేవుంది.

కలెక్టరుగారికి నాసూచన.

జిల్లాలో ఈవిధముగ కరువువ్యాపించిన విషయమును గుర్తించిన కలెక్టరుగారు కరువునివారణకై ఈక్రిందిసూచనల పాలించప్రార్థన.

ఇతరప్రాంతాలనుండి ధాన్యంతెప్పించి, తరుగు ప్రాంతాలకు పంపునపుడు ఆధాన్యం ప్రయివేటు వర్తకుల చేతుల్లోనేక్షుంచక, ఏగ్రామానికి బియ్యంవంపుతారో ఆగ్రామాధికారులు. పంచాయితీబోర్డు అధ్యక్షులు. స్థానిక రైతుకాంగ్రెసు అధ్యక్షుల అజమాయిషీన, వీద, సాద విచక్షణలేకుండా, అందరికి (నెల్లూరులో రేషనామాదిరి)తలకు 3/4 శేరు బియ్యం చొప్పున అందిచే 'నామకార్థపు రేషనింగు' (Informal Rationing) అమలు జరుపవలెను. నిరుపేదలకు పై అజమాయిషీదార్ల శిఫార్సుపైఉచితముగను, పేదలకు చవుకరేటుకును యిప్పించి ప్రాణాలు నిలబెట్టుట ధర్మం. లేదా నిరుద్యోగులకు పనికల్పించి, బియ్యంరూపేణా కూలి ఇచ్చేయేర్పాటు చేయునగును

సూళ్లూరుపేట తాలూకా జమీన్ రైతు సంఘం

సూళ్లూరుపేట తాలూకా జమీన్ రైతు సంఘం 29—12—45 తేది శ్రీ బద్దెపూడి చంగారెడ్డిగారి అధ్యక్షతను సమావేశమైనది.

గూడూరు డివిజనుకు శాసనసభ అభ్యర్థిగా శ్రీ బద్దెపూడి వెంకటనారాయణ రెడ్డిగారిని, హరిజన సీటుకు షణ్ముగంగారిని కాంగ్రెస్ అభ్యర్థులుగా నిర్ణయించ వలసినదిగా రాష్ట్రీ కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు వారిని కోరడమైనది.

తాలూకాలో వర్షాలు లేనందున పంటలుపోయి కరువు యేర్పడినదిగాన తక్షణం యితర ప్రాంతాల నుండి ధాన్యం తెప్పించి డిపోలద్వారా ప్రజల కందించాలనియూ, పైరుపోయిన భూములకు శిస్తు రిమీషన్ యిప్పించాలనీ. నెరికాల్వ, పాముల కాల్వకు తక్షణం రిపేర్లుజరిగించాలనీ, ధాన్యం లెక్వీషన్ చేయుసందర్భంలో రైతుల అవసరాలుపోను మిగలునే లెక్వీషను చేయాలనితీర్మానించిరి.

నెల్లూరుజిల్లాలో కఱవు

బియ్యం దిగుమతి చేయించండి

—(౦)—

కలెక్టరువద్దకు జమీన్ రైతుసంఘ రాయబారం.

నెల్లూరుజిల్లా జమీన్ రైతు సంఘాధ్యక్షులు శ్రీ బద్దెపూడి పేరారెడ్డి, కార్యదర్శి మహానంద, వేనాటి మునుస్వామిరెడ్డి, ముంబాలూరు చెంచురామపువులరెడ్డిగారు యీనెల 4 తేది నెల్లూరుజిల్లా కలెక్టరును కలుసుకొని మెమోరాండం దాఖలుచేశారు. మెమోరాండంలోని సారాంశం:

నెల్లూరుజిల్లాలో హెచ్చుభాగం జమీందారీలక్రింద వుంది. పరిపాలనాసౌష్ఠవంలేక ప్రజలు నానాయిబ్బందులు పడుతున్నారు. అన్యాయ, అక్రమవన్నులవసూలు, బలవంతంగా రాబట్టుటేగాక చెప్పుకుందే రైతులమొర వినేదిక్కు లేకుండావుంది. ఈజమీన్లలో చెర్వులస్థితి చాలాఅధ్వాన్నంగావుంది. పందలాది సంవత్సరాలనుండి రిపేర్లులేవు. హెచ్చుభాగం మెట్టగాన, వర్షాధారంవల్ల, చెర్వునీరువల్ల సాగుకావాలి. కాని నీటివసతులన్నీ శిలపడివున్నందున ఆయకట్టు సాగుటలేదు. పంటలుపోయినపుడు శిస్తురిమీషన్ వర్తతేలేదు. చెర్వులుతెగి మాగాణీ బంజరుగావున్నా పన్నువసూలు కాజరుగుచున్నది. యిక కంచెలవిషయంలో పుల్వరిరేట్లు నానాటికిపెంచారు. 1931 లో మాస్టరుమహాగారేర్పరచిన రాజీషరతుల జమీందారు భగ్నపరచి, కంచెభూములు సాగైనా పుల్లరి విర్భంధంగాపెంచి వసూలు చేస్తున్నారు. ఈసంవత్సరం వర్షాలుసకాలంలోలేనందున కొన్నిచోట్ల, వున్ననూ చాలినంత వేయనందునను. కందుకూరు, గూడూరు డివిజనులలోను పంటలుపాడైనవి. కొన్నిచోట్ల పైర్లు ఎండిపోయి బొందుకోని అమ్ముకుంటున్నారు. తిండిగింజలకుకటకటపడుచున్నారు. కూలిదొరకకకూలీలు అవస్థలుపడుచున్నారు. మరీ నాయుడుపేట, వెంకటగిరి, సూళ్లూరుపేట ప్రాంతాల్లో ప్రజలు గింజలుదొరకక పడేబాధలుచూస్తే గుండె తరుగుకపోతుంది. ఈ పరిస్థితులన్నీ గమనించి తక్షణం యీక్రింది సదుపాయాలు చేయించాలని కలెక్టరుగారినికోరిరి. కార్యదర్శి మహానందగారు వివిధ తాలూకాలనుండివచ్చిన చెర్వులరిపేర్ల మహజర్లనుండి విషయాలు కలెక్టరుగారికి నివేదిస్తూ విపులంగా అన్నివిషయాలు మనవిచేశారు.

(1) ధాన్యం లోటువున్న ప్రాంతాలకు తక్షణం ధాన్యంతెప్పించి మూజువాణీ రేషనింగు అములులో పెట్టి ధాన్యం అందరికి అందించాలని,

(2) పంటలుపోయ్ని ప్రాంతాలకు పూర్తి శిస్తు రిమీషన్ యిప్పించాలని,

(3) జలాధారాలన్నిటిని ప్రభుత్వమే క్రొత్త ఇరిగేషన్ చట్టంప్రకారం మరమ్మతులు తక్షణం చేయించాలని. తద్వారా కూలీలకు పనులుకల్పించాలని.

(4) సక్రమంగా యితరచోట్లనుండి తెప్పించి లోటువున్న ప్రాంతాలకు పంపాలని.

(5) పనులుకావటానికి పుష్కలంగా యిప్పించాలని.

(6) జమీందారీలలో సాగుకు లాయకు అయిన బంజర్లు వేలకొలది యకరాలున్నవి. వాటిని భూములులేని పేదలకు యివ్వాలి (దర్శి తాలూకాలో ఇండ్లచెర్వు, అవులమంద గ్రామాదుల్లో సుమారు 2 వేల యకరాలకుపైగా బంజరువున్నది. దీన్ని సాగుకివ్వమని పెన్నో సంవత్సరాలనుండి అర్జీలు యిస్తున్నా జమీందారు పలకడంలేదు)

(7) తెగిపోయిన చెర్వులను పోడిలి తాలూకా రైతాంగం తామే మరమ్మతు చేసుకుంటామంటున్నారు. కాని జమీందారు నీ, ప్రభుత్వంగాని పర్మిషన్ యివ్వటంలేదు. రిపేర్లకు పర్మిషన్ యిప్పించండి.

కలెక్టరు జవాబు.

